విశాలాంధ్ర నంద్యాల

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 12, ఏప్రిల్ 2023

కొలతల ప్రకారం పనులు చేయండి

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా : ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారం పని చేయాలని అదేవిధంగా ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఏడు గంటలు పని చేయాలని ఏపీవో గౌరీ బాయ్ కూలీలకు సూచించారు. మంగళవారం మండలంలోని తరిగోపుల రామసముద్రం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులు ఆమె పరిశీలించారు. ముందుగా పనులు సరైన కొలతల ప్రకారం చేస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కనీసం 272 రూపాయలు పడాలంటే ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఇచ్చిన కొలతల ప్రకారం పని చేయాలన్నారు. ఎవరైనా హాజరులో అవకతవకలకు పాల్పడితే ఆన్లైన్లో వెంటనే ఏ గ్రూపు వారు అలాంటి పని చేశారు తెలుస్తుందని ఆమె తెలిపారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉపాధి కూలీలకు హెచ్చరించారు. కార్యక్రమంలో టి ఏ జయలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ బాలస్వామి ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్య తలెత్తకుండా చూడండి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపిపి రామిశెట్టి వీరభద్రుడు కోరారు. చాగలమర్రి పట్టణం లోని మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి, ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ రమేష్,ఎంపీడీవో భాగలక్ష్మి ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయితీ కార్యదర్శులు బాధ్యత గా తీసుకొని త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమం లో ఏఓ చంద్రశేఖర్,ఈఓఆర్‌డి నాగేంద్రయ్య,,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగ్గయ్య,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కంటి వెలుగు పథకం - వృద్ధులకు వరం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానిక ప్రభుత్వ వైద్యాధికారి విజయకుమార్ మరియు మహిళ వైద్యాధికారి కావ్య ఆధ్వర్యంలో మంగళ వారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు దృష్టిలోప నివారణ పరీక్షలు, కాటరాక్ట్ నిర్ధారణ పరీక్షలు, ఆప్తాల్మిక్ డాక్టర్ ద్వార వైద్య సేవలు అందించారు. కంటి సమస్యలు గల వృద్ధులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి గుర్తింపు పొందిన కార్పొరేట్ హాస్పిటల్‌కు రెఫర్ చేస్తామని ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించుకోవచ్చని సూచించారు. 60 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుమారు 60 మందికి పైగా కంటి సమస్యలు గల వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డి మరియు సూపర్వైజర్లు అమినాబి ,లక్ష్మీదేవి ,ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

భవనం నిర్మించారు - విద్యుత్ మరిచారు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని శెట్టివీడు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం 2014లో రూ 7.50 లక్షలతో నిర్మించారు.కాని ఉపకేంద్రానికి సంబంధించిన అధికారులు అనుమతి పత్రం ఇవ్వక పోవడంతో విద్యుత్ సౌకర్యం లేకుండా పోయింది.ఉపకేంద్రం నిర్మించినప్పటి నుండి సమీపంలోని ఓ ఇంటి నుండి విద్యుత్ వినియోగించుకుంటూ ఉండేవారు. ప్రస్తుతం ఆ ఇంటి వారు విద్యుత్ కనెక్షన్ తొలగించడంతో వైద్య సిబ్బంది సెల్‌ఫోన్ల లైట్లతో వైద్య పరీక్షలు నిర్వహించాల్సి వస్తోంది.విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో కంప్యూటర్‌లో ఆన్‌లైన్ చేయాలన్న సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. విలువైన మందులు భద్రపరిచే ఫ్రిజ్ కూడా నిరుపయోగంగా మారాయి.దీంతో పాటు నీటి సౌకర్యాలు లేకపోవడంతో రోగులు,సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.ఉన్నతాధికారులు స్పందించి ఆరోగ్య ఉపకేంద్రం లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నవరత్నాల వల్ల ఉపయోగం

విశాలాంధ్ర - డోన్ : సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నవరత్నాల వల్ల ప్రజలకు ఎంతో మేలు చేకూరు తుందని వైసిపి సోషియల్ మీడియా కన్వీనర్ 13వ వార్డు కౌన్సిలర్ దినేష్ గౌడ్ అన్నారు. మంగళవారం 9 వార్డులో జగన్న నువ్వే మా నమ్మకంలో ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా అమోదం పొందే పథకాలు అమలు చేసి జగన్ మళ్ళీ సీఎం అవుతారని దినేష్ గౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మానిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామలన్నీ అమలు చేస్తున్న ఏకైక నాయకుడు జగన్ అని, జగన్ అంటేనే నమ్మకమని అన్నారు.నవ రత్నాలు,ఆరోగ్య శ్రీ, నిరుపేదలకు వరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌస్, కృష్ణా రెడ్డి వాలంటీరీ మొహమ్మద్, గృహసారధులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలోని బెలుం సింగవరం గ్రామంలో వెలసిన సుంకులమ్మ ఆలయం నందు అమ్మవారికి నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. మంగళవారం గ్రామ నాయకుడు రాంశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో సుంకులమ్మ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కాటసాని హాజరయ్యారు. మధ్యాహ్నం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఎస్వీ కృష్ణారెడ్డి పేరం సత్యనారాయణ తదితరులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ నాయకుడు రామ్ శంకర్ రెడ్డి ఇచ్చిన విందులో నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

జాతీయ రహదారికి మరమ్మత్తులు చేపట్టండి

విశాలాంధ్ర - అవుకు : మండలంలోని రామాపురం చెర్లోపల్లి గ్రామాల వద్ద జాతీయ రహదారిపై ఏర్పడ్డ గుంతలను మరమ్మతులు చేపట్టాలని జాతీయ రహదారి అధికారులను మండల అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఎంపీడీవో అజాం ఖాన్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి అధికారులు ఆరు నెలల క్రితం గుంతలకు మరమ్మత్తులను చేపడతామని చెప్పి నేటి వరకు అటువైపు కూడా కన్నెత్తి చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్నది వేసవికాలం కావున ప్రజలకు నీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ రైతులు అధిక లాభాల కోసం చిరు ధాన్యాలను సాగు చేయాలని అన్నారు. మే నెల నుండి భూసార పరీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కరీముల్లా మాట్లాడుతూ మండలంలో నీటి ఎద్దడి ఏర్పడే గ్రామాలైన ఇస్రా నాయక్ తండ, మంగంపేట, మంగంపేట తండా, ఉప్పలపాడు, జూనూతల, కొండమ నాయన పల్లి, మారేమడుగుల, పిక్కిల్లపల్లి తండాలలో ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉప్పలపాడు ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎండ తీవ్రతలు ఎక్కువగా ఉన్నందున అలసతత్వం కలిగితే ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగాలని అన్నారు. జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, ఉప మండల అధ్యక్షులు రామప్ప, ఏఈలు పకీరయ్య, మహబూబ్ బాషా, విద్యాధికారి శ్రీధర్ రావు, పశు వైద్యాధికారి డాక్టర్ భారతీదేవి, డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్ బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు శివమ్మ, నాగ సుంకమ్మ, వెలుగు ఏపీఎం విజయ్ గోపాల్, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - బనగానపల్లె : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల పోస్టల్ సూపరిండెంట్ శ్రీనివాసరావు అన్నారు. ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలోని నోస్సం సబ్ పోస్ట్ ఆఫీస్ ను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ బాలికలు , మహిళల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళ సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ గురించి వివరించారు. మహిళలు కనిష్ఠంగా 1000 రూపాయలు గరిష్ఠంగా రెండు లక్షల రూపాయల వరకు డిపాజిట్ చేసుకోవచ్చన్నారు. గరిష్ఠ కాలపరిమితి రెండు సంవత్సరాలని, రెండు లక్షల రూపాయలు డిపాజిట్ చేసినట్లయితే 7.5% వడ్డీతో కలిపి రూ.2,30,854 మొత్తం తీసుకువచ్చన్నారు. గ్రామీణ, పట్టణమని తేడా లేకుండా ఏ మహిళ అయినా ఈ పథకాన్ని తీసుకోవచ్చని తెలిపారు. సంవత్సరం తర్వాత అవసరం అనుకుంటే 40శాతం విత్ డ్రా చేసుకోవచ్చు అని తెలిపారు.జయలక్ష్మి అనే మహిళకు మహిళా సమ్మాన్ సేవింగ్ సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నొస్సం పోస్టుమాస్టర్ జాకీర్ హుస్సేన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భ్రమరాంబాదేవికి వార్షిక బ్రహ్మోత్సవం

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరజిలుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో శ్రీ భ్రమరాంబ దేవి అమ్మవారికి వార్షిక కుంభోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కుంభోత్సవంలో అమ్మవారికి గుమ్మడి కాయలు కొబ్బరికాయలు నిమ్మకాయలు అన్నపురాశి సాత్విక బలిగా సమర్పించారు. ఈ ఉత్సవంలో అధిక పరిమాణంలో పసుపు, కుంకుమ అమ్మవారికి సమర్పించి శాంతి ప్రక్రియ నిర్వహిస్తారు.మంగళవారం ఉదయం ప్రాతక్కాల పూజల అనంతరం అమ్మవారికి ఆలయ అర్చకులు నవ వర్ణ పూజ, అష్టోత్తర ,కుంకుమ పూజలను, పారాయణలను ,అమ్మవారికి ఏకాంతంగా నిర్వహిస్తారు .శ్రీ భ్రమరాంబా దేవి ఆలయంలో రజకుని చేత ప్రత్యేక ముగ్గు వేయించి శ్రీ చక్రం వద్ద విశేష పూజలు నిర్వహించి సాత్విక బలిగా కొబ్బరికాయలు ,నిమ్మకాయలు , అన్నపు రాశిని సమర్పించి హరిహరాయ గోపురం వద్ద గల మహిషాసురమర్ధినికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .సాయం కాల పూజల్లో భాగంగా శ్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభ హారతి అని సమర్పించడంతో ప్రధాన ఘట్టం ప్రారంభమవుతుంది.రెండో విడత సాత్విక బలి సమర్పించిన అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పిండి వంటలతో అమ్మవారికి మహా నివేదన చేయడం జరుగుతుంది. గ్రామ దేవత అయిన అంకాలమ్మ వారికి కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ విశేష కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ లవన్న,ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

టిడిపికి మళ్ళీ పూర్వ వైభవం ఖాయం

విశాలాంధ్ర - వెలుగోడు : రాష్ట్రంలో జగన్ పాలనలో విసిగిపోయి, టీడీపి కి పూర్వ వైభవం తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. వెలుగోడు పట్టణంలో మంగళవారం సాయంత్రం పెద్ద ఆంజనేయ స్వామి దేవాలయం వీధి లో ఇదేం ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఈద్ కిట్ల పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలోని నదిగడ్డలో రాయల్ స్కూల్ యాజమాన్యం, నారాయణ స్కూల్ ఆధ్వర్యంలో డాక్టర్ వి. యాకూబ్, వారి సోదరులు వి. ఇసాక్ వలి రంజాన్ సందర్భంగా నిరుపేద ప్రజలకు జకాత్ రూపంలో 500 ఈద్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యాకుబ్ మాట్లాడుతూ ఇస్లాం ధర్మానుసారం సంపాదించిన మొత్తం నుండి జకాత్ తీయవలసి వుంటుందని, జకాత్ రూపంలో తీసిన డబ్బుతో గత పది సంవత్సరాలుగా నిరుపేద కుటుంబాలకు ఈద్ కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు డి.యస్. హబీబుల్లా పాల్గొన్నారు. విశిష్ట అతితులుగా కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్, ప్రముఖ ముస్లిమ్ మత పెద్దలు మౌలానా అబ్దుల్ హాది, అబ్దుల్ సలామ్ లు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వీరు ఈ చేస్తున్న సేవలు అభినందించదగినవని అల్లా కృప ఆశీస్సులు వీరిపై ఎల్లవేళలా ఉండాలన్నారు. సాయి వాణి స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ భాష బంధు మిత్రులు పాల్గొన్నారు.

స్టాక్ పాయింట్ పరిశీలన

విశాలాంధ్ర - బనగానపల్లి : ప్రతి విద్యార్థికి మంచి కిట్ అందించేందుకు స్టాక్ పాయింట్‌లో జాగ్రత్తగా భద్రపరచాలని ఏపీ సమగ్ర శిక్ష ఎడిపి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. పి.శ్రీనివాస్ రావు బనగానపల్లె మండలంలోని జేవీకె 4స్టాక్ పాయింట్ అయినటువంటి గవర్నమెంట్ హై స్కూల్ సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని పి.స్వరూప,సీఆర్పిలు, ఏంఐఎస్, డీటీలు, ఐఇఆర్‌టి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : కులమత పార్టీలకతీతంగా అందరికీ వైకాపా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నదని మండల కన్వీనర్ అంబటి గురివిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చింతలాయ పల్లి నందు బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాలతో ఆయన ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు మా నమ్మకం నీవే జగన్ జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకొని జగనన్న స్టిక్కర్ను అతికించారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు రానివారు ఎవరైనా ఉన్నారా అని ఆరా తీశారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చేపడుతున్న వైకాపా ప్రభుత్వాన్ని అందరూ ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అంబటి చంద్రమోహన్ రెడ్డి, ఎంపీపీ నాగవేణి భర్త జయ రామకృష్ణ, సర్పంచ్ లక్ష్మీనారాయణ, కృష్ణ, గోపాల్ రెడ్డి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - అవుకు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమమే పరమా వధిగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని బనగానపల్లి శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి అన్నారు. మండలంలోని గుల్ల సింగవరం గ్రామంలో 2.60 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులను నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, పాణ్యం శాసనసభ్యుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి,ల తో కలిసి ప్రాథమిక పాఠశాల, సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, అంగన్వాడి భవనం, సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ప్రజా ప్రతినిధులకు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున మేల తాళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి ఒకవైపు, సంక్షేమ పథకాలు మరోవైపు అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని అన్నారు. పాదయాత్ర సమయంలో చెప్పినవే కాకుండా చెప్పనివి కూడా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి దేనని అన్నారు. శాసనసభ్యులు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక సంక్షోభ సమయంలో కూడా ప్రభుత్వ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి దేనిని అన్నారు.వైసీపీ సీనియర్ నాయకులు చల్లా సూర్యప్రకాష్ రెడ్డి, సర్పంచు కాటసాని రమాకాంత్ రెడ్డి, యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి,కాటసాని ప్రసాద్ రెడ్డి, కాటసాని చంద్రశేఖర్ రెడ్డి,కాటసాని తిరుపాల్రెడ్డి,జడ్పిటిసి చల్లా శ్రీలక్ష్మి, చల్లా విజయ భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గోపవరం గోపాల్ రెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి, కాశీపురం అయ్యపు రెడ్డి, బండి బ్రహ్మానందరెడ్డి, సుంకేసుల పార్థసారథి రెడ్డి, చిన్న తులసి రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఎంపీడీవో అజామ్ ఖాన్, ప్రభుత్వ వైద్యాధికారులు వినోద్‌కుమార్ యమునా, వ్యవసాయ అధికారి శ్రీధర్ రావు, సచివాలయ సిబ్బంది వాలంటరీలు, పాల్గొన్నారు.సిఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలోఎస్సై జగదీశ్వర్ రెడ్డి బందోబస్తు ఏర్పాటు చేశారు.

టంగుటూరు పెద్దమ్మకు విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లి : బనగానపల్లె మండలంలోని టంగుటూరు పెద్దమ్మకు నంద్యాల జిల్లా సంజామల మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన దుగ్గిరెడ్డి రామాంజనేయ రెడ్డి వారి సతీమణి ఆనంద కుమారి వారి కుమారుడు డి సాయి యశ్వంత్ కుమార్ రెడ్డి టంగుటూరు పెద్దమ్మ తల్లి మీద భక్తితో 60,000/-వేల రూపాయలు పెద్దమ్మతల్లి ఆలయ అభివృద్ధి కొరకు విరాళం ఇవ్వడం జరిగింది.

ఆడపడుచులకు అండ జగనన్న ఆసరా

విశాలాంధ్ర - రుద్రవరం : రాష్ట్రంలోని ప్రతి ఆడపడుచు ఆర్థికంగా బలపడాలనే లక్ష్యంతో వారికి అండగా నిలబడాలనె ధ్యేయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ అసరా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణం లో మూడవ విడత వైయస్సార్ ఆసరా పథకంలో భాగంగా 4 కోట్ల 59 లక్షల 28 వేల 86 రూపాయల చెక్కును పొదుపు మహిళలకు ఎమ్మెల్యే అందజేశారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ వీర రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, గంగిశెట్టి తిమ్మయ్య, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఏడి గిడ్డయ్య, జెడ్పిటిసి మాధవి, ఏరియా కోఆర్డినేటర్‌దానం,అయా శాఖలకు చెందిన అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి

విశాలాంధ్ర- నందికొట్కూరు : పట్టణంలో స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం మున్సిపల్ చైర్మన్ దాని సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల లేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆనాటి సమాజంలో కుల వివక్షతకు వ్యతిరేకంగా, బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడుతూ అందరికీ విద్యను అందేలా చూసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అంతేకాకుండా కుల నిర్మూలన కోసం స్త్రీల అభ్యున్నత కోసం కృషి చేసిన బలహీన వర్గాల దీనబాంధవుడనీ అన్నారు. సమ సమాజ నిర్మాణ కృషివల్లుడు, భవిష్యత్ తరాలకు స్ఫూర్తి ప్రదాత గా నిలిచిన ఘన చరిత్ర మహాత్మ జ్యోతిరావు పూలే కు ఉందని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కాలూరి శివప్రసాద్, శ్రీనంది జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీకాంత్, చింత విజయ భాస్కర్, కౌన్సిలర్లు చిన్నరాజు, అబ్దుల్ రావు ఫ్, లాలూ ప్రసాద్, రాజు, బ్రహ్మయ్య ఆచారి, కురువ శీను తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి : పట్టణంలోని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో టీడీపీ బీసీ సెల్ నంద్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ సల్లా నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను మంగళవారం జరిపారు. స్థానిక కార్యాలయం లో జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బాల దస్తగిరి, నాయకులు బ్రహ్మయ్య, ఆచారి, నీలం ధనుంజయుడు, ఫకృద్దీన్, లాలు, ఉసేని తదితరులు పాల్గొన్నారు.

వెలుగోడు : వెలుగోడు పట్టణంలో వేంపెంట సర్కిల్లో మహాత్మా జ్యోతిరావు పూలే 197 జయంతిని మంగళవారం జాతీయ బి.సి.సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఆయన ఆశయాలను సాధించాలని చెప్పారు. జాతీయ బి.సి.సంఘము రాష్ట్ర కార్యదర్శి ఎస్.రఘు రాముడు యాదవ్ మాట్లాడుతూ బి.సి.ఎస్సి ,ఎస్టీ, మైనార్టీలతో కలసి హక్కుల కోసం పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. కె.వి.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాందాస్ , ఎస్టీ సంఘము జిల్లా నాయకులు నగేష్ నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగశేషులు, బి.సి.మండల నాయకులు నాగేశ్వర రావు యాదవ్ , నాగన్న , ఖాజన్న గౌడ్, అంకన్న, పేపర్ శివుడు తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను మంగళవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సుబ్బ రాజు ఆధ్వర్యంలో ఆయా శాఖ అధికారులు సుబ్రహ్మణ్యం, సుంకన్న, గంగన్న తదితరులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. స్థానిక టిడిపి కార్యాలయం నందు కోటపాట శివరామిరెడ్డి, నంద్యాల ప్రసాద్, నాగార్జున రెడ్డి, గోపాల్ తదితర నాయకుల ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు జరుపుకున్నారు.

ఉయ్యాలవాడ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషిచేసిన మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడిచి ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం పూలే 197వ జయంతి సందర్భంగా స్థానిక మోడల్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల పరిషత్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ప్రిన్సిపాల్ నూర్జహాన్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ రఫీ, ఏపీఓ రవి ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

బనగానపల్లె : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని బీసీ సంఘం జిల్లా నాయకులు సిద్ధపు పాండురంగ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం బనగానపల్లె పట్టణంలోని బీసీ సంఘం కార్యాలయంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ,భారత దేశ తొలి ఉపాధ్యాయుడు సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా బీసీ సంఘం, యాదవ సంఘంల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అఖిలభారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గ కన్వీనర్ మద్దయ్య యాదవ్, స్టైల్లో టైలర్ దస్తగిరి, కోనేటి శ్రీనివాసులు, బీసీ సంఘం నాయకులు, నందవరం సర్పంచ్ నాగరాజు, కొంగని పవన్ కుమార్, సాదు కొట్టం మహేష్ యాదవ్, లింగాల దేవేంద్ర యాదవ్, క్రైప సుధాకర్ యాదవ్, బీసీ సంఘం నాయకులు నందవరం శ్రీనివాసులు, టైలర్ మౌలాలి, వెంకటాపురం శ్రీనివాసులు, నాగేంద్ర పాల్గొన్నారు.

పగిడ్యాల : స్త్రీల విద్య కోసం ఎంతో పోరాటం చేసిన వ్యక్తి జ్యోతి రావు పూలే అని పగి డ్యాల మండల జడ్పిటిసి సభ్యురాలు పుల్యాల దివ్య, ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, అన్నారు. మంగళవారం మండల కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అణచివేతకు వ్యతిరేకంగా నిరంతర ంగా పోరాటం చేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిబా గోవిందరావు పూలే. అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శేషన్న, ఎంపీడీవో వెంకట రమణ, విస్తరణ అధికారి పుల్లయ్య, ఏపీఎం శ్రీనివాసులు, ఏపీవో మద్దిలేటి, సచివాలయ సిబ్బంది,వైకెపి సిబ్బంది పాల్గొన్నారు.

జూపాడుబంగ్లా : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అందరికీ ఆదర్శప్రాయులని పారుమంచాల గ్రామ సర్పంచ్ మాధవరం ప్రకాశం తెలిపారు. మంగళవారం మండలంలోని పారుమంచాల జిల్లా పరిషత్ పాఠశాలలో 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పూలే చిత్రపటానికి పూలమాలవేసి నీ వాళ్ళుఅర్పించారు. ఈ సందర్భంగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు రోషన్న మాట్లాడుతూ జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11తేదిన మహారాష్ట్రలోని గోవింద రావు,చిన్న బాయిలకు జన్మించారని ఆయన తెలిపారు. అంటరాని స్త్రీలకు మహిళలకు విద్యానందించడానికి సుమారు 16 పాఠశాలలు ఏర్పాటు చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మన్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 12, ఏప్రిల్ 2023

అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర - దేవనకొండ : మండలంలో అభివృద్ధికి అధికారులు సహకరించేలా వ్యవహరించాలని ఎమ్పీపి లక్ష్మిదేవి అన్నారు. ఎమ్పీడిఓ కార్యాలయం సమావేశ భవనంలో మంగళవారం సర్వసభ్యసమావేశం ఎమ్పీపి అద్యతన నిర్వహించారు. సమావేశానికి ముందు కోరం లేకపోవడంతో లేట్‌గా ప్రారంభించారు. మండలంలోని గెజిటెడ్ సంతకాల కోసం అధికారుల వద్దకు విద్యార్థులు వస్తే సంతకాలు చేయడంలో నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు పడుతున్నారని గెజిటెడ్ అధికారులు స్పందించాలన్నారు. గ్రామాలలో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులకు తెలియకుండా పనులు చేసి విలువ లేకుండా పోతుందని సర్పంచు భాస్కర్ ఆవేధన వ్యక్తం చేశారు. మిషన్ వాత్సల్య ద్వారా పేద పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సుఫర్‌వైజర్ సుమిత్రమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడిఓ గౌరిదేవి, తహశీల్దార్ వెంకటేష్‌నాయక్,ఎఓ సురేష్‌బాబు, ఎంఈఓ రంగస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ మురళివిజయ మోహన్, ఈఓఆర్‌డి సూర్య నారాయణ, సర్పంచులు,ఎమ్పీటీసిలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర - కర్నూలు : నగరంలో ప్రభుత్వ మరియు దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాం తానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు అన్నారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జి.సృజనకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగరంలో ప్రభుత్వ మరియు దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు రాజకీయ నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎక్కడ ప్రభుత్వ భూములు కనిపించిన రోజుల వ్యవధిలోనే వెంచర్లు వేసి,వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపిం చారు.దీనికి రెవెన్యూ అధికారులు సైతం సహకరిస్తున్నారని అన్నారు. ముడుపులకు ఆశ పడి పనిచేయడం సరికాద న్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీ ని ఎలాంటి కనీస సౌకర్యాలు లేని చోట కేటాయించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు.జనావాసానికి ఆమోదయోగ్యంగా ఉన్న నగరంలోని ప్రభుత్వ భూములను ఇల్లు లేని నిరుపేదలకు కేటాయించాలని అన్నారు. పేదలకు ఇళ్లు ఇవ్వాలని సీపీఐ ఆధ్వర్యంలో చేసే కార్యకలాపాలను కొందరు దుష్ప్రచారాలు చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. కావున జిల్లా యంత్రాంగం స్పందించిన నగరంలోనే ఇళ్ళను నిర్మించుకునేందుకు స్థలం కేటాయించాలని అన్నారు. కలెక్టర్ స్పందిస్తూ జిల్లా యంత్రాంగంతో చర్చిస్తామని అన్నారు. ఈ వినతిపత్రం సమర్పించిన వారిలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు సి.మహేష్,డి.శ్రీనివాసరావు,నగర కార్యవర్గ సభ్యులు బీసన్న,నల్లన్న,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.శరత్ కుమార్ ఉన్నారు.

2024లో టీడీపీదే విజయం

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : రాబోయే ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించు తీరుతుందని మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. మంగళవారం కల్లూరు అర్బన్ 31వ వార్డ్ శరీన్ నగర్‌లో తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఎంతో ఇబ్బంది పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు రాష్ట్రంలో వైకాపా చేసినటువంటి అరాచకాలు ప్రజల్లోకి తీసుకోవాల్సిన బాధ్యత టిడిపి కార్యకర్తలు, నాయకులు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్ర మంలో 31 వ వార్డ్ ఇంచార్జి వార్డ్ శైలజ యాదవ్,వార్డ్ నాయకులు కృష్ణ, ఏసు, ఆదం, చిన్న స్వామి,సురేష్, మహిళలు సువర్ణ,సుజాత, మహాలక్ష్మి, మేరీ,కల్లూరు అర్బన్ వార్డ్ ముఖ్య నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగి రెడ్డి,బిసి సెల్ రాష్ట సెక్రటరీ కాసాని మహేష్ గౌడ్,నియోజకవర్గ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు యస్ ఫిరోజ్, తెలుగు యువత రాష్ట సెక్రటరీ శేఖర్ చౌదరి,కల్లూరు మాజీ ఎంపీపీ మాదేశ్, జిల్లా కార్యదర్శి కెతురు మదు, తెలుగు యువత విజయ్ యాదవ్, యస్సీ సెల్ నాయకులు బాబు రాజు, ధనుంజయ, వీరేంద్ర కుమార్, తారకరాం నగర్ అనిల్, దొడ్డి పాడు బాషా, నెర్వాడ జాఫర్, టీడీపీ నాయకులు కార్యకర్తలు టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మంచి భోజనాన్ని అందివ్వాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం రుచికరంగా అందివ్వాలని మండల అభివృద్ధి అధికారి ఏసీ రాముడు అన్నారు. మంగళవారం సి.బెళగల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన ఆకస్మికంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి వంట నిర్వాహకులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం అలాగే మంచి రుచికరంగా భోజనాన్ని పెట్టాలని సరిగా ఇవ్వడం లేదని ఎటువంటి ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఈఓఆర్‌డి సందీప్ ఉన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

విశాలాంధ్ర - హొళగుంద : సిద్ధార్థ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది పాఠశాల హెడ్మాస్టర్ చిదానంద ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి ముఖ్యఅతిథి మాజీ సర్పంచ్ గ్రామ పెద్ద రాజ పంపన్నగౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించ కుండా తగిన జాగ్రత్తలు పాటిస్తే జీవితాంతం బాగుంటామని అన్నారు. 400మందికి జనరల్ వైద్య చికిత్స వంటి వైద్య చికిత్స కంటి వైద్య చికిత్సను అందించినట్లు పాఠశాల హెడ్మాస్టర్ చిదానంద పేర్కొన్నారు .ప్రజల సహకారంతో వైద్య శిబిరం నిర్వహించామని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య చికిత్స పొందినందుకు కృతజ్ఞతలు తెలిపారు .వైద్య శిబిరంలో డాక్టర్లు కృష్ణ ప్రసాద్, డాక్టర్ జయశ్రీ డెంటిస్టులు, డాక్టర్ రఘు కుమార్ ,డాక్టర్ పూర్ణిమ పవాడి, కంటి వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య చికిత్స అందించారు. వైద్య శిబిరంలో సిద్ధార్థ పాఠశాల సిబ్బంది కలాం ,భవాని మూర్తి, పవన్‌కుమార్ పవాడీ, సుశీల, గాయత్రి,మున్ని, హెడ్మాస్టర్ చిదానంద ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు జగన్‌కే సాధ్యం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమని మండల వైస్ ఎంపీపీ పరమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో వైస్ ఎంపీపీ పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు జగనన్నే మా భవిష్యత్తు - మా నమ్మకం జగన్ కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ నాయకులు హనుమంతు, శరణప్ప, మానప్ప, నరసప్ప, భీమన్న, కాశీం ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. రాష్ట్రాన్ని అభి వృద్ధి పథంలో నడిపించే సత్తా ఒక్క జగన్ కే ఉందన్నారు. కావున ప్రజలు రాబోయే ఎన్నికల్లో కూడా జగన్ నే ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.

మహిళా కారాగారాల సందర్శన

విశాలాంధ్ర - కర్నూలు లీగల్ : దిశ ఒన్ స్టాప్ కేంద్రం, జిల్లా,మహిళా కారాగారాలను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకటనాగశ్రీనివాసరావు,జాతీయ, రాష్ట న్యాయ సేవాధికార సంస్థ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు ,జిల్లా ప్రధాన న్యాయ మూర్తి గౌరవనీయులైన ఎన్. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాసరావు న దిశ ఒన్ స్టాప్ కేంద్రం, కర్నూలును తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్‌లను పరిశీలించి అక్కడ ఉన్న ప్రజలకు, మహిళలకు, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో కార్య దర్శి సి.హెచ్.వెంకట నాగ శ్రీనివాస రావు మహిళలకు సంబంధించిన చట్టాలను, ప్రభుత్వ పథకాలను, లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్. వెంకట నాగ శ్రీనివాస రావు, లీగల్ ఎయిడ్ కౌన్సెల్స్, జైలు పర్యవేక్షణ అధికారులు,పాల్గొన్నారు.

ప్రచార పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - పత్తికొండ : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు సిపిఐ, సిపిఎం పార్టీలు తలపెట్టిన ప్రచార బేరి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యలు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి పక్షాలు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే మోడీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతు కలను అణచివేస్తుందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఆదాని కంపెనీలకు అప్పనంగా అప్పగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఏపీకి ప్రత్యేక హెూదా, విభజన హామీలు సాధించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. వేసవికాలం దృష్ట్యా గ్రామాలలో నెలకొన్న త్రాగునీటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 106 చెరువులకు నీళ్లు నింపాలని, హంద్రీనీవా కాలువ కింద ఉన్న కుడి, ఎడమ కాలువలను పూర్తి చేసి పంట పొలాలకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ సీనియర్ నాయకులు పి.భీమ లింగప్ప, సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, తిమ్మయ్య, కారన్న, కారుమంచి, ప్రజా సంఘాల నాయకులు పెద్ద వీరన్న, హనుమేష్, రవి, గిడ్డయ్య గౌడ్, జొహరాపురం కాశి, సుంకన్న, శ్రీనివాసులు, శంకర్ పాల్గొన్నారు.

కోడుమూరు : సమస్యలను తెలుసుకునేందుకు 14న సిపిఐ సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా ప్రదర్శన పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి కృష్ణ, సిపిఎం మండల కార్యదర్శి గఫూర్మియాలు తెలిపారు. మంగళవారం పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి బి రాజు అధ్యక్షతన జరిగిన వామపక్ష కలయిక సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైయస్సార్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తున్నాయన్నారు. సిపిఐ సీనియర్ నాయకులు బి మునిస్వామి,తిమ్మప్ప, సిఐటియు మండల నాయకులు వీరన్న, జీప్ డ్రైవర్ వర్కర్స్ యూనియన్ నాయకులు మద్దూరు చిన్న రాముడు,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు సుంకన్న, ఆర్టీసీ నాయకులు మండనారాయణ,వల్కూరు నాయకులు, లక్ష్మన్న, మునిస్వామి, బాబురెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు టౌన్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్న గౌడ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులులు పిలుపు నిచ్చారు. మంగళశారం సీపీఐ - సిపిఎం జాతీయ సమితి పిలుపుమేరకు ఈ నెల 14 నుండి 30తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరుతూ సీపీఐ కార్యాలయంలో సీపీఐ-సిపిఎం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్నగౌడ్,పట్టణ కార్యదర్శిలి జి.రంగన్న, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు, నియోజవర్గ నాయకులు హనుమంతు, సీపీఐ ఎమ్మిగనూరు,నందవరం, గోనెగండ్ల, మండల కార్యదర్శిలు బీటీ చిన్నన్న,గిడ్డయ్య,నాగప్ప,సీపీఐ సీనియర్ నాయకులు సత్యన్న, జబ్బర్, రాజీవ్,సిపిఎం నాయకులు రాముడు అబ్దుల్లా పాల్గొన్నారు.

ఆస్పరి : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 14వ తేదీ నుండి 30వ తేదీ వరకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజకీయ ప్రచార యాత్రలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి, సిపిఎం జిల్లా నాయకులు హనుమంతులు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన సీపీఐ, సిపిఎం, విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వామపక్ష నాయకులు అంజనయ్య, సుంకన్న, ఉరుకుందప్ప, బ్రహ్మయ్య, బడే సాబ్, రంగన్న, రామాంజనేయ, ఉరుకుందప్ప, వీరన్న, గురుస్వామి, వై ఎఫ్ నాయకులు రంగస్వామి, భాష తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్ర ప్రారంభం

విశాలాంధ్ర - కర్నూలు : పాణ్యం నియోజకవర్గ జనసేన నాయకులు వై. బజారి ఆధ్వర్యంలో చిన్నటేకూరు ఆంజనేయస్వామి ఆశీస్సులతో జనసేన చలివేంద్రమును పాణ్యం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చింతా సురేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా బజారి మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజల దాహము తీర్చేందుకు గత 8సంవత్సరముల నుండి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ ప్రాంతంలో సుమారు 20 గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు కలుస్తున్నారని మధ్యాహ్న సమయంలో నీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీంతో ఉచితంగా చలివేంద్రం ప్రారంభిం చామన్నారు. వారంలో ఒకరోజు మజ్జిగ మరొక రోజు బెల్లం పానకం మిగతా రోజులు మినరల్ వాటర్ అందుబాటులో ఉంచుతామని, అందరూ దీనిని సద్వినియోగం చేసు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మత్స్యకార విభాగ కమిటీ రాష్ట్ర కార్యదర్శి తెలుగు గోవిందరాజు, రాయలసీమ కోఆర్డినేటర్ హసీనా బేగం. వెంకటసుబ్బయ్య, సతీష్, బి.నాగరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, నియోజక వర్గ జనసేన నాయకులు హుసేన్, రంగస్వామి, ఎల్లా రాముడు, బి.అంజి, జి.శివ, తిమ్మరాజు, షేక్షావలి గ్రామ జనసైనికులు కార్యకర్తలు వీర మహిళలు పాల్గోనడం జరిగింది.

ఇరు వర్గాల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర - కోసిగి : స్థానిక మూడో వార్డులోని బీసి, యస్.సి కులాలకు చెందిన ఇరువర్గాలు మంగళవారం ఘర్షణ పడ్డారు. స్థానికులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు పూర్వం ఎస్సీ కులానికి చెందిన మారెమ్మ గుడి అక్కడే ఉండేదనీ ,అయితే మారెమ్మ దేవాలయం పాతది కావడంతో గత 25సంవత్సరాల క్రితం వేరే చోట ఎస్సీలు కొత్తగుడి కట్టుకున్నారు. పాత మారెమ్మ గుడి స్థలం ఖాళీగా ఉండటంతో అక్కడే ఉన్న కొంత మంది బీ.సి కులానికి చెందిన వారు ఆ స్థలాన్ని అక్రమించు కున్నారు. దీంతో ఎస్సీ పెద్దలు తమ మారెమ్మ గుడి స్థలంలో ఎందుకు ఇళ్లు నిర్మిస్తున్నారని,నిలదీశారు.మాట మాట పెరిగి కులం పేరుతో దూషిస్తూ బీసి యువకులు దాడికి పాల్పడ్డారని ఎస్సీ కుల పెద్దలు తెలిపారు. గుడి స్థలంలో అనధికారికంగా బీసీ కులస్తులు అక్రమంగా, దౌర్జన్యంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతుండంతో ఈ ఘర్షణ మొదలైంది. బీసీలు మాకే ఎదురు చెబుతావా అంటూ ఎస్సీలను కులం పేరుతో దూషిస్తూ కొంత మంది బీ.సి యువకులు ఎస్సీలపై రాళ్లు కర్రలతో దాడికి దిగారు. ఈ దాడిలో గాయపడిన ఎస్సీ కులానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆదోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న యస్.ఐ రాజారెడ్డి సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించి పూర్తిస్థాయి విచారణ చేపట్టి బీసీ కులానికి సంబంధించిన వారిపై ఏడు మందిపై , ఎస్సీ కులానికి సంబంధించిన ఏడు మందిపై తహశీల్దార్ సమక్షంలో బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికుడు మృతి

విశాలాంధ్ర - చిప్పగిరి : మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామానికి చెందిన హరిజన సుంకన్న (60) పారిశుద్ధ్య కార్మికుడు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. చిప్పగిరి పంచాయతీ నందు 25 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వర్తించాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్య బారిన పడి కోలుకోలేక మృతి చెందాడు. పరిశుద్ధ కార్మికులు సుంకన్న మృతి పట్ల గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు, చిప్పగిరి జెడ్పిటిసి సభ్యులు విరుపాక్షి, చిప్పగిరి మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగభూషణం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మిషన్ వాత్సల్య పథకానికి గడువు పొడిగించాలి

విశాలాంధ్ర - బ్యూరో కర్నూలు : మిషన్ వాత్సల్యా పథకంకు నెలరోజులు గడువు పెంచాలని ఆంధ్రప్రదేశ్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోషియోషన్ రాష్ట్రప్రదాన కార్యదర్శి జె లలితమ్మ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ వాత్సల్య పథకం గ్రామీణ పట్టణ పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించినదన్నారు. 18 సంవత్స రాల లోపల ఉన్న పిల్లలందరికీ అమ్మ లేదా నాన్న మరియు ఇద్దరు బిడ్డలకు ఒంటరి మహిళల పిల్లలకు 4000 రూపాయలు వారి ఖాతాకు జమ చేయడం జరుగు తుందన్నారు. ఇందుకు గాను వారి ఆధార్ కార్డ్,బర్త్ సర్టిఫికెట్లు,స్టడీ సర్టిఫికెట్లు, సేకరించడానికి మరియు బ్యాంకు ఖాతాలు జాయింట్ అకౌంట్ చేయాలంటే సంబంధిత బ్యాంకు అధి.కారులు సమయం కావాలంటు న్నారని తెలిపారు. తల్లి తండ్రి ఇద్దరినీ లేదా ఒక్కరిని కోల్పోయిన వారు కావున వీరికి సంబంధించిన వివరాలు సక్రమంగా లేనందున, టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్ ఉన్నందున ఆధార్‌లు,స్కూల్ అడ్మిషన్లలో పుట్టిన తేదీ వివరాలు,తప్పుగా ఉన్నందున సంరక్షకులు కొన్ని ప్రాంతాలలో వలసలు వెళ్లినందున వారందరినీ పిలిపించి ఈ పథకానికి సంబంధించిన వివరాలన్నీ సేకరించి అప్లై చేయించడానికి ఒక నెల సమయం కావాలన్నారు. ఈనెల 15వ తేదీకి అప్లై చేయించడం కష్టతరంగా ఉందన్నారు. సంబంధిత అధికారులు పై సమస్యలను పునరాలోచించి మిషన్ వాత్సల్య పథకానికి ఒక నెల రోజులు పొడగించి అర్హులైన అనాథ పిల్లలకు సహాయం అందే ఈ పథకం ద్వారా చర్యలు తీసుకోవలసి ఉంటుందన్నారు.

వెల్దుర్తి : మిషన్ వాత్సల్య పథకానికి ఒక నెల రోజులు పొడిగించి అర్హులైన అనాథ పిల్లలకు సహాయం అందే ఈ పథకం అందరికీ సంబంధిత అధికారులకు కోరడమైందని ఆంధ్రప్రదేశ్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (అనుబంధం) లలితమ్మ అన్నారు. కావున సంబంధిత అధికారులు పై సమస్యలను పునరాలోచించి మిషన్ వాత్సల్య పథకానికి ఒక నెల రోజులు పొడగించి అర్హులైన అనాథ పిల్లలకు సహాయం అందే ఈ పథకం అందరికీ సంబంధిత అధికారులకు తెలియజేయడమైనది.

బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

విశాలాంధ్ర - కర్నూలు రూరల్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సుధాకర్ బాబు ఆయన సేవలను కొనియాడారు. జ్యోతిరావు పూలే అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడన్నార్. వివక్ష, పేదరికం, ఆర్థిక అసమానతలను నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారని. పూలె గారు వితంతు పునర్వివాహం గురించి చైతన్యం తీసుకు వచ్చారని శూద్రులకు చదువు నేర్పించాల్సినఅవసరం ఉందని అప్పటి బ్రిటీష్ పాలకులతో పాఠశాలలు ఏర్పాటు చేయించారన్నారు. సమాజంలో నిమ్న జాతులు, స్త్రీలు, కార్మికులు, కర్షకులు ఎలా దోపిడీకి గురవుతున్నారో, ఎలా అణచివేయ బడుతున్నారో చూసి వారికి ప్రతిఘటన మార్గం చూపించారని ప్రతి ఒక్కరూ కృషి పట్టుదలతో పూలే ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ముందుగా మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 196 వ జయంతి సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు బి.బతుకన్న కోడుమూరు కాంగ్రెస్ ఇంచార్జ్ దామోదరం రాధాకృష్ణ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్ సి బజారన్న కిసాన్ సెల్ అధ్యక్షులు పోతుల శేఖర్ డాక్టర్ సెల్ చైర్మన్ అమరేంద్ర రెడ్డి సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ బీసీ సెల్ చైర్మన్ బి మద్దిలేటి కాంగ్రెస్ నాయకులు ఉండవెల్లి వెంకటన్న రాజేంద్రప్రసాద్ తిక్కస్వామి శివానంద్ సౌలురాజు వశీ భాష ఐఎన్టియుసి ఆనందం ప్రభాకర్ మహిళా కాంగ్రెస్ కే వి లక్ష్మి ఎల్లమ్మ మద్దమ్మ మొదలైన వారు పాల్గొన్నారు.

కర్నూలు లీగల్ : మహాత్మ జ్యోతి రావు పులే జయంతి సందర్భంగా మంగళవారం కల్లూరు అర్బన్ శరీన్ నగర్‌లో జ్యోతి రావు పులే అంబేద్కర్‌ల విగ్రహాలకు గౌరు దంపతులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంగళవారం పాణ్యం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మరియు టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీ కులాలకు పదవులు తప్ప ఏం చేసింది లేదన్నారు. ఈనాడు రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గొప్పలు తప్ప ప్రజలకు సంక్షేమ పథకాలు బిసి కులాలకు చెందిన కార్పొరేషన్లు నిధులు లేకుండా వేరే ప్రయోజనాల కోసం వాడుకోవడం ఎంతవరకు సమంజసం ఉన్నారు ఓన్లీ పదవులు ఇచ్చి ప్రభవాలు గడుపుతున్నారన్నారు. ఇప్పట ికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్పొరేషలకు నిధులు కేటాయించి ప్రతి కుటుంబా నికి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.అర్బన్ వార్డ్ ముఖ్య నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెరుగు పురుషోత్తమ రెడ్డి,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రహ్మణ పల్లె నాగిరెడ్డి,తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్,బిసి సెల్ రాష్ట సెక్రటరీ కాసాని మహేష్ గౌడ్,కల్లూరు మాజీ ఎంపీపీ మాదేశ్,బిసి సాధికార కమిటీ మెంబర్ వీజీ వెంకటేష్,యస్సీ సెల్ నాయకులు బాబు రాజు, దొడ్డిపాడు బాషా,ధనుంజయ,వై జగన్, గోల్డ్ ఇబ్రహీం,కార్యకర్తలు టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద : సిద్ధార్థ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో మంగళవారం జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల హెడ్మాస్టర్ చిదానంద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ చిదానంద మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రబావి పులేకు చదువు చెప్పి ఉపాధ్యాయునిగా చేసి గొప్ప విద్యాదాతగా నిలిచాడని కొనియాడారు

.ఎన్నో సామాజిక రుగ్మతులను తొలగించినాడని మహిళల చదువు కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. బిజెపి నాయకుడు దేవప్ప, పాఠశాల ఉపాధ్యాయులు పవాడి పవన్‌కుమార్,కలాం, మున్ని, గాయత్రిమూర్తి,భవాని,సుశీల,విద్యార్థులుపాల్గొన్నారు.

సి.బెళగల్ : మండల కేంద్రమైన సి.బెళగల్ లోని మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి ఏసీ రాముడు మండల కార్యాలయ సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. మంగళవారం జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీడీవో ఏసీ రాముడు తో పాటుఈఓ ఆర్ డి సందీప్, ఏపీఓ లక్ష్మన్న, సి బెళగల్ ఎంపీటీసీ వీరన్న గౌడ్. ఎనగండ్ల ఎంపీటీసీ తిమ్మప్ప మరియు ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలు పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం,భీమాస్ హోల్లో బిసి సంఘం నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఫెడరేషన్ నాయకులు నీలకంతప్ప, దస్తగిరి నాయుడు, మల్లేశ్వరరావు,బసవరాజు, గోవింద రావు,సాయినాథ్, ఆంజనేయులు,సాయిబాబా, శేషన్న, చెన్నబసప్ప ఈరన్న,కుమార్ స్వామి, మద్దిలేటి, నారాయణప్ప, రత్నయ్య, రాజేశ్వరరావు, వీరభద్ర, రాముడు, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.